భగ్గుమన్న బీఆర్ఎస్

- పాలమూరులో నిరసన హోరు
- కదం తొక్కిన రైతన్న
- హాజరైన మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, నాయకులు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, ఆగస్టు 22 : అర్హత ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో జరిగిన కార్యక్రమానికి మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొనగా.. పార్టీశ్రేణులు, రైతులు కదం తొక్కారు. కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు నమ్మబోమని పలువురు అన్నారు. ప్ల కార్డులు పట్టుకొని రేవంత్ సర్కారుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ, మున్సిపల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు రాజేశ్వర్‌గౌడ్, నర్సింహులు, రహేమాన్, ముడాచైర్మన్ వెంకన్న, మాజీఎంపీపీ బాలరాజు, రైతుసమితి అధ్యక్షుడు గోపాల్ యాదవ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, మహబూబ్‌నగర్, హన్వాడ మండల అధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు గణేశ్, అనంతరెడ్డి, ప్రవీణ్, నాయకులు స్వామి, ప్రభాకర్, ఇమ్రాన్, సుధాకర్, అన్వర్, చెన్నయ్య, అమీద్‌ఉద్దీన్ పాల్గొన్నారు.

పాలమూరులో రైతులతో కలిసి ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బేషరతుగా రైతులందరికీ మాఫీ చేయాలి

ధర్నాలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

- మక్తల్‌జాతీయ రహదారిపై బీఆర్ఎస్ ధర్నాలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం

మక్తల్, ఆగస్టు 22: రైతులందరికీ బేషరతుగా రూ.2లక్షల రుణమాఫీ చేయాలని మక్తల్ మాజీఎమ్మెల్యే చిట్టెంరామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం మక్తల్‌లో జాతీయ రహదారి 167పై రైతులతో కలిసి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తానని గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి రైతులను మోసం చేశారని విమర్శించారు. మూడు విడుతల్లో ఇప్పటివరకు కేవలం 40శాతం మంది రైతులకే రుణమాఫీ జరిగిందని, మిగిలిన వారు వ్యవసాయ కార్యాలయాలు, బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. రైతుబంధు నిధులు రుణమాఫీకి వాడుకొని చేతులు దులుపుకొన్నారని విమర్శించారు. మక్తల్ నియోజకవర్గంలో 13 బ్యాంక్‌ల్లో 19,929 మంది రైతులకు రూ.186.39 కోట్లు మాత్రమే రుణమాఫీ అయ్యిందన్నారు. కార్యక్రమంలో ఊట్కూర్ మాజీజెడ్పీటీసీ అశోక్‌గౌడ్, ఊట్కూర్, మాగనూర్ మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లారెడ్డి, లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఆశిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్‌గౌడ్, శివప్ప, పట్టణ అధ్యక్షుడు చిన్నహన్మంతు, గాల్‌రెడ్డి, రవికుమార్‌యాదవ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉసురు తగులుతది

- ప్రతిరైతుకూ ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి
- మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర, ఆగస్టు 22 : రుణమాఫీకి అర్హులైన ప్రతిరైతుకూ ఆంక్షలేకుండా అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాలతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నియోజకవర్గ కేంద్రంలో రైతులతో కలిసి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అధికారంలో కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిరైతుకు రూ.2లక్షల వరకు రుణమాఫీ అయ్యిందని చెబుతుంటే మంత్రులు మాత్రం ఇంకా పూర్తి కాలేదన్నారు. ఎన్నికల సమయంలో గెలుపుకోసం సీఎం ఎక్కడికి వెళితే అక్కడి దేవుళ్లపై ఒట్టు వేసిన ఘనత రేవంత్‌రెడ్డికి దక్కుతుందన్నారు. రైతుల రుణమాఫీ విషయంలో సీఎం మాఫీ పూర్తయిందని చెబుతుంటే మంత్రులు రుణమాఫీపై తలోమాట లెక్కలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. ఇంకా 17లక్షల మందికి రుణమాఫీ చేయాల్సి ఉందని మంత్రి ఉత్తమ్ అంటుంటే వ్యవసాయశాఖ మంత్రి పొంగులేటి రాష్ట్రంలో రుణమాఫీ మరో రూ.12 వేల కోట్లు ఇంకా ఇవ్వాలని అంటున్నారని, అదేవిధంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఒక సారి రూ.31వేల కోట్లు అని, బ్యాంకర్ల సమావేశంలో రూ.7,500 కోట్లని చెప్పడం విడ్డూరంగా ఉందని గుర్తు చేశారు. రాష్ట్రంలో 42 లక్షల మంది రైతులకు రూ. 31వేల కోట్ల రుణమాఫీ చేయాలని మరో మంత్రి తుమ్మల చెప్పడ జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు కేవలం 22లక్షల మందికి రూ.17కోట్ల రుణమాఫీ మాత్రమే ప్రభుత్వం చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంతి స్థాయిని మర్చి పాఠశాల విద్యార్థుల ఎదుట సీఎం చిల్లరమాటలు మాట్లాడి కేసీఆర్‌పై అసభ్య వ్యాఖ్యలు చేశారన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు మాయమాటలతో గెలిచి రుణమాఫీ పూర్తి చేయకుండా సంబురాలు చేయడం సిగ్గుచేటన్నారు. బ్యాంకులో ఎంతఅప్పుఉన్న రూ.2లక్షల వరకు మాఫీ చేస్తామన్నారు. కాని రైతులకు మాఫీ కాకపోవడంతో రైతులకు బ్యాంకు అధికారులు మిగితావి కడితేనే మాఫీ అన్ని చెప్పడంతో రైతులు చాలా మంది పుస్తెలతాళ్లు అమ్మి రైతులు లోను కడుతుండ్రుఅని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనంతరం మాజీ కార్పొరేషన్ చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ స్కూల్ పిల్లల ఎదుట సోయి లేకుండా బజారుభాష మాట్లాడటం సిగుచేటన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయకుండా ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు రకారకాల నాటకాలు అడుతున్నారని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని తగిన సమయంలో బుద్ధి చెబుతారన్నారు. అనంతరం రైతులతో కలిసి తాసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చితాసీల్దార్ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల మాజీ ఎంపీపీలు హర్షవర్ధన్‌రెడ్డి, గుంతమౌనిక, నాయకులు కర్ణకార్‌రెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, జెట్టినరసింహారెడ్డి, ఉస్కిల వెంకట్రాములు, వెంకటేశ్వర్‌రెడ్డి, రాము, బాలరాజు, ఆయా గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మోసం చేసిన కాంగ్రెస్ వైదొలగాలి

ధర్నాలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహులు

నవాబ్‌పేట, ఆగస్టు 22: రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాడెమోని నర్సింహులు అన్నారు. తాసీల్దార్ కార్యాలయం ఎదుట పార్టీ ఆధ్వ ర్యం లో ధర్నా నిర్వహించారు. వివిధ గ్రామా ల నుంచి పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి, రే వంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశా రు. అనంతరం మండలాధ్యక్షుడు మాడెమోని నర్సిములు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు రైతులకు మాయమాటలు చెప్పి ఒట్లు వేయించుకొని.. అధికారంలోకి వచ్చిన తర్వాత మోసం చేశారని ఆరోపించారు. అనంతరం తాసీల్దార్ నాన్యానాయక్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శీనయ్య, మాజీ డీసీఎంఎస్ వైస్ చైర్మన్ రాంప్రసాద్, మాజీ మా ర్కెట్ చైర్మన్ లక్ష్మయ్య, వైస్ చైర్మన్ చం దర్‌నాయక్, బీఆర్ఎస్ నాయకులు ప్ర తాప్, చెన్నయ్య, సంతోశ్‌రె డ్డి, అబ్దుల్లా, యాదయ్యయాదవ్, తాహెర్, కృష్ణగౌడ్, గో పాల్‌గౌడ్, రఘుగుప్తా, మెండె శ్రీను, రఘుగౌడ్, నర్సింహనాయక్, శంకర్, రాజునాయక్, తరుణ్‌నాయక్, ప్రకాశ్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చాలి

మహ్మదాబాద్/గండీడ్ , ఆగస్టు 22: మండల పరిధిలోని దేశాయిపల్లి ఎక్స్ రోడ్డులో గురువారం ఉమ్మడి గండీడ్ మండల బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాక ముందు ఇచ్చిన వాగ్దానాలను షరతులు లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బోరింగ్‌తండాకు చెందిన లక్ష్మీబాయి మాట్లాడుతూ నీవు రుణమాఫీ ఎవరికి ఇచ్చినవు సీఎం రేవంత్‌రెడ్డి అని ప్రశ్నించారు. కార్యక్రమంలో గండీడ్ మండల అధ్యక్షుడు పెంట్యానాయక్, మహ్మదాబాద్ మండల అధ్యక్షుడు భిక్షపతి, డైరెక్టర్ వెంకటయ్య, మాజీ సర్పంచులు రఘు, కిరణకుమార్‌రెడ్డి, నీలేశ్‌నాయక్, రవీందర్, రైతు సమన్వయ సమితి గండీడ్ మండల అధ్యక్షుడు గోపాల్, నాయకులు బాలవర్ధన్‌రెడ్డి, సుధాకర్, వెంకట్‌రెడ్డి, సూర్యనాయక్, కాశీనాథ్‌రెడ్డి, అంజిలయ్య ఆయాగ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి

ఆశచూపి మోసం చేసిన కాంగ్రెస్

- పేట ధర్నాలో పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి


ధర్నాలో పాల్గొన్న రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు

నారాయణపేట, ఆగస్టు 22: కాంగ్రెస్ నాయకులు బోగస్ మాటలు మానుకోవాలని, షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ అమలుచేయాలని బీఆర్ఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో జిల్లాపార్టీ అధ్యక్షుడు, మాజీఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 9, 2023 కంటే ముందు రుణాలు తీసుకున్న రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రూ.2లక్షల వరకు ఏకకాలంలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో ప్రజలకు అవి కానీ హామీలు ఆశ చూపి, గద్దెనెక్కిన తర్వాత ఎనిమిది నెలలుగా మోసం చే స్తున్నదని విమర్శించారు. అందువల్లే రైతులం తా నిత్యం బ్యాంకులు, కలెక్టర్ కార్యాలయం, తాసీల్దార్, వ్యవసాయ శాఖ కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారన్నారు. రైతుల వెంట బీఆర్ఎస్ పార్టీ ఉందని, వారి సమస్యలు పరిష్కరించకుంటే కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లోకి అడుగు పెట్టనివ్వబోమన్నారు. వారం రోజుల్లో సమస్య పరిష్కరించకుంటే ఊరూరికి వెళ్లి రచ్చబండవద్ద కూర్చొని రైతుల రుణమాఫీ వివరాలు సేకరించి, రైతులతరపున ప్రభుత్వాన్ని స్తంభింపజేస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు విజయ్‌సాగర్, కోయిల్‌కొండ, దామరగిద్ద, ధన్వాడ మండల పార్టీఅధ్యక్షులు కృష్ణయ్య, సుభాష్, వెంకట్‌రెడ్డితో పాటు నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రాములు, వెంకట్‌రెడ్డి, కిషన్ రావు, జగదీశ్, చెన్నారెడ్డి, బోయలక్ష్మణ్, రాజు, బసిరెడ్డి, శేఖర్ రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సుధీర్‌రావు, తిరుపతయ్య, భాస్కర్‌రెడ్డి, సునీల్, దేవ్‌రాజ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోజుకోమాటతో రైతులకు ఇబ్బందులు

జడ్చర్లలో నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

జడ్చర్ల, ఆగస్టు 22: ప్రతిరైతుకు రూ.2లక్షల రుణమాఫీ చేయాలని డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జడ్చర్లలోని తాసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి రోడ్డుపై ధర్నా చేశారు. కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డితోపాటు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రజని, జెడ్పీ మాజీవైస్ చైర్మన్ యాదయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.2లక్షల రుణమాఫీ చేయకుండా సీఎం రేవంత్‌రెడ్డి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని, రోజుకోమాట చెబుతూ, దేవుళ్లపై ఒట్లు వేస్తూ కాలం గడుపుతున్నారని విమర్శించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అదేవిధంగా అంబేద్కర్‌చౌక్‌లో తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. తెలంగాణతల్లి విగ్రహాన్ని హైదరాబాద్‌లోని సచివాలయం ఎదుట ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సుదర్శన్‌గౌడ్, జడ్చర్ల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి, ఇంతియాజ్‌ఖాన్, రామ్మోహన్, కావలి నర్సిములు, రంజిత్‌బాబు, కృష్ణారెడ్డి, పర్వత్‌రెడ్డి, మురళి, నాగిరెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, పర్వత్‌లాల్, దానిష్, శ్రీశైలంయాదవ్, కరాటే శ్రీను, శ్రీనివాస్‌రెడ్డి, శంకర్‌నాయక్, రవినాయక్, పార్వతమ్మ ఉన్నారు.

మిడ్జిల్‌లో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రైతులను మోసం చేసిన కాంగ్రెస్

మిడ్జిల్, ఆగస్టు 22: రుణమాఫీ చేయకుండా రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాండు అన్నారు. గురువారం మండల కేంద్రంలో కల్వకుర్తి–జడ్చర్ల దారిలో బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రూ.రెండు లక్షల రుణమాఫీ చేస్తామని 40శాతం మంది రైతులకే చేశారని, మిగతా వారిని మోసం చేసి మాట తప్పిన రేవంత్‌రెడ్డిని ప్రజలు నమ్మడం లేదన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుదర్శన్, మాజీ జెడ్పీటీసీ శశిరేఖబాలు, శ్రీనివాస్‌గౌడ్, సుకుమార్, జగన్‌గౌడ్, వెంకటయ్య, శేఖర్, శ్రీనివాసులు, నారాయణరెడ్డి, భాస్కర్, భీంరాజు, భద్రయ్య, బంగారు, బుచ్చయ్య, వరుణ్‌రాజు, మల్లయ్య, రాఘవేందర్, శంకరయ్యగౌడ్ ఉన్నారు.

మాట తప్పొద్దు

మద్దూర్ (కొత్తపల్లి), ఆగస్టు 22: రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక తాసీల్దార్ కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లి పాతబస్టాండ్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు రైతులతో కలిసి ధర్నా చేశారు. ఈ సందర్భంగా సలీం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపాల్ మాట్లాడుతూ ఎన్నికలసందర్భంగా తిమ్మారెడ్డిపల్లి బావాజీదేవుడిసాక్షిగా రుణమాఫీ హామీని అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో కోస్గి మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ వీరారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శివకుమార్, జగదీశ్వర్, బుగ్గప్ప, చారి, బాల్‌రెడ్డి, నెల్లిరాములు, చంద్రశేఖర్ అనంత్‌రెడ్డి, నారాయణ, కిషన్‌నాయక్, గోవర్ధన్, రాజు, వెంకట్‌రాములు, సురేశ్ ఉన్నారు. కొత్తపల్లిలో ధర్నాలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

పాత బస్టాండ్ ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతుల ధర్నా

హన్వాడ, ఆగస్టు 22: ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని రైతు సంఘం నాయకులు లక్ష్మ య్య, నర్సిములు అన్నారు. గురువారం మండల కేం ద్రంలో రైతు రుణమాఫీపై తెలంగాణ రైతు సంఘం ఆ ధ్వర్యంలో ధర్నా కార్యక్రమంలో చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు రాము లు, బాల్‌రెడ్డి, రవి, వెంకట్‌రాములు, నర్సిములు, సంకరరాములు తది తరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా సాగితేనే విజయం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ విద్యావిభా గం, ఆగస్టు 22: ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగితేనే విజయం సాధిస్తారని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. గురువా రం జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కళాశాలలో 'పయనీర్ ఈఏపీ సెట్' శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఎమ్మెల్యే తనసొంతనిధులు వినియోగించి శిక్షణ ఇప్పించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో డీఐఈవో ఉమామహేశ్వర్ పాల్గొన్నారు.

దవాఖానల్లో ఫీజులు వివరాలు ప్రదర్శించాలి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఆగస్టు 22: ప్రైవేట్ దవాఖాన ఫీజుల వివరాలు స్పష్టంగా ప్రదర్శించాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో ఐఎంఏ ఆధ్వర్యంలో ప్రైవేట్ యాజమాన్యాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

మెడికల్ కళాశాల పనులు పూర్తిచేయాలి

- కలెక్టర్ సిక్తాపట్నాయక్

నారాయణపేట టౌన్, ఆగస్టు 22: మెడికల్ కళాశాలలో మిగిలిపోయిన పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశించారు. గురువారం మెడికల్ కళాశాల నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాంకిషన్ పాల్గొన్నారు.

తుదినివేదిక అందజేస్తాం..

ఆర్‌వోఆర్ చట్టం 2024పై అభిప్రాయ సేకరణ కోసం సీనియర్ సిటిజన్లు, మేధావులు ఇచ్చిన సలహాలు, సూచనల నివేదికను అందజేస్తామని కలెక్టర్ అ న్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఎస్పీ యోగేశ్ గౌతమ్‌తో కలిసి ఆర్‌వోఆర్ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సమావేశంలో అదనపుకలెక్టర్ అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన విద్య లక్ష్యం

ఊట్కూర్, ఆగస్టు 22: ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించడమే లక్ష్యమని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం ప్రాథమిక పాఠశాలను తనిఖీ నిర్వహించారు. జెడ్పీ బాలుర పాఠశాలలో వసతులు కల్పించాలని మాజీసర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, ఉపసర్పంచ్ రహిమాన్ కలెక్టర్‌ను కోరారు.

వైద్యులపై అదనపు కలెక్టర్ ఆగ్రహం

మూసాపేట(అడ్డాకుల), ఆగస్టు 22 : అడ్డాకుల పీహెచ్‌సీలో వైద్యులు లేకపోవడంపై అడిషనల్ కలెక్టర్‌శివేంద్రప్రతాప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం దవాఖానను ఆయన తనిఖీ చేశారు. ఆ సమయంలో దవాఖానలో ఒక్కస్టాఫ్ నర్సు తప్పితే డాక్టర్, మిగతా సిబ్బంది ఎవరూ లేకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకు స్టాఫ్‌నర్సు జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న సమావేశానికి వెళ్లినట్లుగా చెప్పుకొచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డీఎంహెచ్‌వోతో మాట్లాడి చర్యలకు తీసుకుంటామని చెప్పారు. ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంపీవో విజయ్‌కుమార్ యాదవ్, ఏపీఎం సుదీర్‌కుమార్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా యావలమ్మ బోనాలు

బాలానగర్, ఆగస్టు 61; బాలానగర్ మండల కేంద్రంలో గురువారం యావలమ్మ బోనాలు వైభవంగా నిర్వహించారు. బోనాల పండుగను పురస్కరించుకుని హైద్రాబాద్ నుంచి తెప్పించిన ప్రత్యేక రథాలతో, బోనాల వేడుకలు సాగాయి. వివిధ పార్టీకు చెందిన నాయకులు పోటాపోటీగా బోనాలవేడుకలను నిర్వహించారు. మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ గురువారం ఉదయం బోనాల వేడుకలను పరిశీలించారు. రూరల్ సీఐ నాగార్జునగౌడ్, బాలానగర్ ఎస్సై తిరుపాజీ నేతృత్వంలో బందోబస్తు నిర్వహించారు.

జడ్చర్ల పుర కమిషనర్‌పై ఫిర్యాదు

జడ్చర్ల, ఆగస్టు 22: జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ రాజయ్య స్థానిక మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా కార్మికులు, యూనియన్ నాయకులపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్‌కు గురువారం కార్మిక నాయకులు ఫిర్యాదు చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్, కార్యదర్శి వెంకటేశ్ ఉన్నారు.

చిత్తనూర్‌లో భారీ చోరీ

మరికల్, ఆగస్టు 53: మండలంలోని చిత్తనూర్‌లో గురువారం చోరీ జరిగినట్లు మరికల్ ఎస్సై మురళి తెలిపారు. ఆ వివరాలు ఇలా.. చిత్తనూర్‌కు చెందిన బత్తుల రవి గొర్రెలుకాసేందుకు గురువారం ఉదయం ఇంటినుంచి వెళ్లారు. దీంతో ఇంట్లో ఎవ్వరూ లేకపోవడంతో దుండగులు ఇంట్లోకి ప్రవేశించి బీరువాలోని రూ.లక్ష నగదు, 20తులాల వెండి, 9తులాల బంగారం, 14జతలవెండి చైన్‌లను అపహరించారు. మధ్యాహ్నం ఇంటికిరాగా చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పేట డీఎస్పీ లింగయ్య, మరికల్ సీఐ రాజేందర్‌రెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీంను రప్పించి ఆధారాలు సేకరించారు.

బహిరంగ హెచ్చరిక

మహబూబ్‌నగర్ మండలం మరియు జిల్లా, ఎదిర రెవెన్యూ వార్డు పద్ద సర్వేనం, 677 లో భూమికి సంబంధించినది.

ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియపర్చునది ఏమనగా. నా క్లయింటు కర్నె లక్ష్మయ్య. అలియాస్ బోడ లక్ష్మయ్య తండ్రి కర్నె నర్సయ్య అలియాస్ నర్సుడు మరియు ఆతని అన్న కర్నె రాములు అలియాస్ బోడ రాములు తండ్రి కర్నె నర్సయ్య అలియాస్ నర్సుడు. ఇద్దరి నివాసం: ఎదిర, మహబూబ్‌నగర్ జిల్లా, ఎదిర శివారులో గల భూమి సర్వే నం. 677 విస్తీర్ణం 16-38 గుంటలు గల భూమిపై రక్షిత కౌలుదారులుగా హక్కులు కలిగియున్నారు. సదరు భూమి పట్టాదారులైన యం.డి. భాజా బషీర్‌ద్దిన్ తండ్రి మహబూబ్ హుసేన్ మరియు మహ్మద్ భాజా మురీరుద్దీన్ తండ్రి మహబూబ్ హుసేన్ పట్టాదారులు కలిసి కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మకై తప్పుడు రికార్డులను సృష్టించారు. మరియు రికార్డుల నుండి రక్షిత కౌలుదారుల పేరును అక్రమంగా తొలగింపజేసారు. మరియు నా క్లయింట్లకు (టెనెంట్ దార్లకు) తెలియకుండా అట్టి భూమిలో వెంచర్ చేసినారు. అట్టి విషయమును తెలుసుకొని జిల్లా కోర్టు మహబూబ్‌నగర్ నందు నా క్లయింట్లు దావా ఓ.ఎస్. నం. 44/2021 ను వేసినారు మరియు ఇంజక్షన్ పిటిషన్ 61/2021 కూడా పెండింగ్‌లో సదరు కోర్టులో కలదు. ప్రస్తుతము ఇట్టి భూమిపై భాజా బషీర్‌ద్దిన్ మరియు పట్టాదార్లపై రూరల్ పి.ఎస్. మహబూబ్‌నగర్ నందు ఎఫ్.ఐ.ఆర్. నం. 672/ 2022 గా కేసు నమోదైయున్నది. కావున ఇట్టి భూమి సర్వే నం. 677 విస్తీర్ణం ఎ. 16-38 గుంటల భూమిని గానీ, ఇట్టి భూమిపై చేసిన వెంచర్లోని ప్లాట్లు కొనుగోలుగానీ, అమ్మడంగానీ చేయరాదు.. ఒకవేళ ఎవరైనా కొనుగోలు చేసిన, అమ్మినచో అట్టి దానిని కొన్నవారు మరియు అమ్మినవారు శిక్షార్హులు వహించగలరు. కాగలరు. ఆ తరువాత ఉత్పన్నమయ్యే అన్ని పర్యవసానాలకు వారే భాధ్యత వహించగలరు

తేది: 23.08.2024

మీనాంబర్ సానె, బిఎస్.సి. బి.ఎల్., న్యాయవాది & నోటరీ
ఫ్లాటు నం. 802, బి. బ్లాక్, ముప్ప మెలోడీ, ఉస్మాన్ నగర్, తెల్లాపూర్ గ్రామం, రామచంద్రాపురం మండలం, సంగారెడ్డి జిల్లా, హైద్రాబాద్, సెల్: 9396310402

FORM NO. 2 SUMMONS FOR SETTLEMEN